



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం
మార్చి 3, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# యుద్ధం భీకర రూపం

**మూడో రోజుకు ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికా దాడులు**

- 130 నగరాలపై బాంబుల వర్షం‌ 600 దాటిన మృతులు
- హెజ్బొల్లా ప్రతీకార దాడులతో లెబనాన్‌లో ఉద్రిక్తత
- గల్ఫ్ దేశాలపై క్షిపణులు.. అమెరికాకు యూరప్ మద్దతు
- చమురు కేంద్రాలపై దాడులతో ప్రపంచ ఆందోళన
- టెహ్రాన్‌లో వాయుసేన, క్షిపణి కేంద్రాలే ప్రధాన లక్ష్యం
- బంకర్లలోకి పరుగులు తీస్తున్న ఇజ్రాయెల్ పౌరులు
- ఇరాన్‌కు మద్దతుగా మిలిటెంట్ గుంపుల రంగప్రవేశం
- పశ్చిమాసియా అంతటా విస్తరిస్తున్న ఘర్షణల మబ్బులు

దుబాయ్: పశ్చిమాసియా మరింత ఉద్రిక్తతల్లో కూరుకుపోతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు మూడో రోజుకు చేరుకోగా యుద్ధం తీవ్రరూపం దాల్చింది. సోమవారం ఒక్కరోజే సుమారు 130 నగరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, బాంబులతో దాడులు జరిగాయి. ముఖ్యంగా రాజధాని టెహ్రాన్ (మిగతా 2వ పేజీలో)





## మరిన్ని భీకర దాడులు చేస్తాం, ఇరాన్ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: ట్రంప్

తమ జోలికి ఎవరు వచ్చినా వదిలి పెట్టేది లేదన్న డొనాల్డ్ ట్రంప్

ప్రపంచంలో అమెరికా సైన్యం అత్యంత శక్తిమంతమైనదని ధీమా

ఆ సైన్యాన్ని ఇప్పుడు ఉపయోగిస్తున్నామని వెల్లడి





# ప్రజల కోణంలో పనిచేయండి

**డీసీసీ అధ్యక్షులే భవిష్యత్ నాయకులు : రాహుల్**

- పదవులు లక్ష్యం కాదుడ బాధ్యతే ముఖ్యమని దిశానిర్దేశం
- బీజేపీ అధికార దాహంపై ఘాటు విమర్శలు
- ఉన్నోడి వైపు బీజేపీడ లేనోడి వైపు కాంగ్రెస్
- సమన్వయంతో సాగుతున్న సీఎం, పీసీసీ చీఫ్‌కు ప్రశంసలు
- ట్రేడ్ డీల్ అంశంపై కేంద్రంపై ఆరోపణలు

హైదరాబాద్: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులే రాబోయే రోజుల్లో మంచి నాయకులుగా ఎదుగుతారని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. మీలోనే భవిష్యత్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు ఉన్నారని పేర్కొన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని, ఎవరికీ గులామిగిరి చేయవద్దని స్పష్టం చేశారు. పార్టీకి కళ్లూ చెవులూ మీరేనని అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణ శిబిరం

(మిగతా 2వ పేజీలో)

19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి

## సీఎంని అయ్యా: రేవంత్

తన మీద కేసులు పెట్టారని,
కోర్టుకు వెళ్లారని గుర్తు చేసుకున్న రేవంత్

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా
చేయడమే లక్ష్యమని వ్యాఖ్య





## భారత్‌కు కెనడా నుంచి 2.6 బిలియన్ డాలర్ల యురేనియం

- అణుఇంధన భద్రతకు కీలక ఒప్పందం
- అరుదైన ఖనిజాల దిగుమతిపై అవగాహన పత్రాలు
- మోదీమార్క్ కార్నీ భేటీలో ద్వైపాక్షిక చర్చలు
- నాలుగేళ్లలో వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు పెంపు లక్ష్యం
- సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం త్వరలో ఖరారు

న్యూఢిల్లీ: భారత్‌కు కెనడా నుంచి భారీ స్థాయిలో యురేనియం సరఫరా కానుంది. ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2.6 బిలియన్ డాలర్ల విలువైన యురేనియం సరఫరా ఒప్పందంపై రెండు దేశాలు సంతకాలు చేశాయి. దీని ద్వారా దేశ అణుశక్తి రంగానికి దీర్ఘకాలిక ఇంధన భరోసా లభించనుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఢిల్లీలో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలపై

(మిగతా 2వ పేజీలో)

## కాళేశ్వరం కూల్చేందుకు రేవంత్ కుట్రలు: కేటీఆర్

బ్యారేజీల భద్రతపై
సమగ్ర విచారణకు డిమాండ్

తెలంగాణ వనరుల
పరిరక్షణే బీఆర్ఎస్ ధ్యేయం: కేటీఆర్



హైదరాబాద్: కేటీఆర్ కీలక వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిసరాల్లో ఉద్రిక్తత రాజుకుంది. బ్యారేజీల సమీపంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు తీవ్రమైన ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఏవైనా అనర్థాలు సంభవిస్తే పూర్తి బాధ్యత కాంగ్రెస్‌పార్టీదేనని స్పష్టం చేశారు. నిబంధనలను పక్కనపెట్టి భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టడం

(మిగతా 2వ పేజీలో)

## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష
- 6.4 లక్షల ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం: మహేశ్వర్‌రెడ్డి
- డీఏలు, గ్రాట్యూటీ, పీఎఫ్ బకాయిలు ఇంకా పెండింగ్‌లోనే
- అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై డీకే అరుణ ధ్వజమెత్తు
- ఉద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం: ఈటెల, రఘునందన్‌రావు



## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం.. ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 45 డిగ్రీలు దాటే అవకాశం
- తమిళనాడులోనూ 3 నెలల పాటు ఎండల తీవ్రత



# చందానగర్ విధ్యా స్కూల్ అన్యువల్ డే వేడుకలు

వార్త మిర్రర్, శేరిలింగంపల్లి : సైబరాబాద్ నగరంలోని చందానగర్ ప్రాంతానికి చెందిన విధా స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ (అన్యువల్ డే) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలు బీ.హెచ్.ఎల్ కమ్యూనిటీ సెంటర్ వేదికగా ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆటపాటలు, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ చేసిన రంగస్థల ప్రదర్శనలు సభికుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ప్రత్యేకంగా చిన్నారుల నృత్యాలు, సమూహ గీతాలు, థీమ్ ఆధారిత ప్రదర్శనలు అందరి మనసులు దోచుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ స్కూల్ గురించి గొప్పగా మాట్లాడారు. తమకు విధా స్కూల్‌లో లభిస్తున్న విద్య, ఉపాధ్యాయుల సహకారం, స్నేహపూర్వక వాతావరణం గురించి పిల్లలు ఆనందంగా వివరించారు. స్కూల్ తమను కేవలం చదువులకే కాకుండా కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ముందుకు నడిపిస్తోందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థుల్లోని అంతర్లీన ప్రతిభను వెలికితీయడమే విధా స్కూల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అలవరచడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న



నైపుణ్యాలను వెలికి తీస్తున్నాయని ప్రశంసించారు. మొత్తం మీద చందానగర్ విధా స్కూల్ నిర్వహించిన అన్యువల్ డే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# సంగారెడ్డి జిల్లాలో అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావిణ్య కు ఫిర్యాదు చేసిన తెలంగాణ బతుకమ్మ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కందాడి మణిపాల్‌రెడ్డి



TELANGANA ASSIGNED LAND OWNERS WELFARE ASSOCIATION

Chief Advisor Dr.Gali Vinod Kumar | Chief Advisor Dr.J.B. Raju | Advisor Lingala Sudheer | Advisor D.Sudarshan Babu

Date: 02/03/2026

సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్, కంది, సిగ్గాపూర్, గట్టు లింగంపల్లి, మనూర్, నాగలి గిద్ద మండలం, చుట్టుపక్కల ప్రాంతంలో అక్రమ లేఔట్‌లు ఏర్పాటు చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలను మోసం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు ఫిర్యాదు చేసిన తెలంగాణ బతుకమ్మ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కందాడి మణిపాల్ రెడ్డి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కస్టమర్లకు గుంటల చొప్పున అమ్ముతూ ప్రజల వద్ద కోట్లు కాజేస్తున్న ఫామ్ ల్యాండ్ లేఔట్ ఓనర్లు, ప్రజలకు చుట్టుపక్క అందాలను చూపిస్తూ ఫ్రూట్ ప్లాంట్స్ పేరుతో పచ్చని చెట్ల మధ్యన ఫామ్ హౌస్ కట్టుకునేందుకు వీలుందని 1గుంట నుంచి 5 గుంటలు 10 గుంటలు పేరుతో కస్టమర్లను మాయలో పెట్టి ప్రభుత్వ అనుమతులు లేకుండానే స్థానిక నేతల చేతులు తడిపి, అధికారుల కను సన్నల్లో అక్రమ దందాలు నిర్వహిస్తున్నారని వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఐపీఎస్ కు తెలిపారు తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మణిపాల్ రెడ్డి



# ఆధ్యాత్మిక గురువు పవన్ గురూజీని సన్మానించిన కృష్ణ గోపాల్ సేవ సమితి సభ్యులు

### పవన్ గురూజీ ఆధ్యాత్మిక ప్రవచనాలతో ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తారు - కపిల్ కుమార్ అగర్వాల్




వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : అత్తాపూర్ శివాలయంలో పవన్ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ శ్యామ్ జి భగవాన్ కీర్తనల ద్వారా ప్రజలలో భక్తి భావాన్ని పెంపొందిస్తూ ప్రజల జీవన మార్గాన్ని చూపిస్తుంటారు. ఈ కార్యక్రమానికి కృష్ణ గోపాల్ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు



కపిల్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో పవన్ గురూజీ కార్యక్రమానికి హాజరై పవన్ గురూజీ ని ఘనంగా సన్మానించారు. కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ పవన్ గురూజీ జైపూర్ నుంచి హైదరాబాద్ వరకు అనేక పట్టణాల్లో శ్యామ్ జి భగవాన్ కథలు, భజనలు ఆధ్యాత్మిక ప్రవచనాలు చెబుతూ శ్యామ్ భగవాన్ కీర్తనల ద్వారా ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తూ జీవన మార్గాన్ని చూపిస్తుంటారని తెలిపారు. అనంతరం భక్తి ప్రవచనాల కార్యక్రమంలో పవన్ గురూజీ ని కపిల్ కుమార్ అగర్వాల్ టీం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక గురువు పవన్ గురూజీ మాట్లాడుతూ శ్యామ్ భగవాన్ పేరుతో కృష్ణ గోపాల్ సేవా సమితి పేరుతో నిరుపేదలకు, పాఠశాల విద్యార్థులకు, ఆలయానికి వచ్చే భక్తులకు 11 సంవత్సరాలుగా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మీకు శ్యాంజి భగవాన్ ఆశీస్సులు ఉంటాయని తెలిపారు పవన్ గురూజీ కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులను కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్, సభ్యులు సిద్ధార్థ పాల్చం, పాక సతీష్ యాదవ్, సునీల్ ధారడే, సురేష్ ధవాలి, మరియు సమితి సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు



# జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా: రేవంత్

### రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యమని వ్యాఖ్య

తాను 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ చీఫ్ షర్మిల తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తానని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పైరవీలు చేయలేదని తెలిపారు. తన మీద అనేక కేసులు పెట్టారని, కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కూడా అదేనని అన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, రాహుల్ గాంధీ అనేక సమస్యలపై పోరాటం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మరిన్ని భీకర దాడులు చేస్తాం, ఇరాన్ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దు: ట్రంప్ హెచ్చరిక

### తమ జోలికి ఎవరు వచ్చినా వదిలి పెట్టేది లేదన్న డొనాల్డ్ ట్రంప్

### ప్రపంచంలో అమెరికా సైన్యం అత్యంత శక్తిమంతమైనదని ధీమా

### ఆ సైన్యాన్ని ఇప్పుడు ఉపయోగిస్తున్నామని వెల్లడి



మరిన్ని భీకర దాడులు చేస్తామని, ఇరాన్ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, ప్రతిదాడులు మూడో రోజు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ, తమ జోలికి ఎవరు వచ్చినా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. త్వరలో మరిన్ని తీవ్ర దాడులు ఉంటాయని తెలిపారు. ప్రజలంతా సురక్షితంగా ఉండాలని, వారు ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యాన్ని అమెరికా కలిగి ఉందని, దానిని ఇప్పుడు ఉపయోగిస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ సాఫీగా, తమకు ఎలాంటి ఇబ్బందిలేకుండా సాగుతోందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. ఇరాన్ ప్రజలు నియంత పాలన నుంచి స్వేచ్ఛ పొందడానికి అమెరికా ఈ సైనిక చర్యకు ఉపక్రమించిందని అన్నారు. ఇరాన్ ఇలాగే దాడులు కొనసాగిస్తే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఇరాన్‌పై అసలైన దాడిని ఇంకా ప్రారంభించలేదని, ఆ దేశం ఇలాగే వ్యవహరిస్తే దాడి తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఆయన సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.

## భారత్‌కు కెనడా నుంచి 2.6 బిలియన్ డాలర్ల యురేనియం

విస్తృత చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యురేనియం సరఫరాతో పాటు అరుదైన ఖనిజాల దిగుమతి, కీలక రంగాల్లో సహకారానికి సంబంధించిన అవగాహన ఒప్పందాలు కుదిరాయి. భారత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో అణుశక్తి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుంది. చిన్న, మధ్య తరహా అణు రియాక్టర్లు, శుద్ధ ఇంధన ఉత్పత్తి, సరఫరా గొలుసుల బలోపేతం వంటి అంశాల్లో కూడా ఇరుదేశాలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. ప్రస్తుతం సుమారు 13 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రాబోయే నాలుగేళ్లలో 50 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పెట్టుబడులు, రక్షణ, సాంకేతికత, విద్య, పునరుత్పాదక ఇంధనం రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఉగ్రవాదం, ప్రపంచ శాంతి, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై కూడా నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. త్వరలోనే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాన్ని ఖరారు చేసి ఆర్థిక సంబంధాలకు మరింత బలం చేకూర్చాలని నిర్ణయించారు. ఈ పరిణామాలతో భారత్‌కెనడా సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం.. ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!

తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల వరకు (ఎంఏఎం సీజన్... మార్చి-ఏప్రిల్-మే) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది. సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు.

**తెలంగాణ, ఏపీల్లో పరిస్థితి ఇలా..**

ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

## కాళేశ్వరం కూల్చేందుకు రేవంత్ కుట్రలు: కేటీఆర్



అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. బ్యారేజీలకు అత్యంత సమీప ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు చేపట్టరాదనే స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ తవ్వకాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ చర్యలు కేవలం నిబంధనల విరుద్ధమే కాకుండా ప్రజాసంపదను ప్రమాదంలోకి నెట్టేవని వ్యాఖ్యానించారు. సంబంధిత మాఫియాపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ తర్వాత ఇప్పుడు అన్నారం బ్యారేజీ లక్ష్యంగా మారిందని, ఇది యాదృచ్ఛికం కాదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. భారీ ఎక్సవేటర్లతో పిల్లర్ల సమీపంలో తవ్వకాలు జరగడం వల్ల నిర్మాణ భద్రతకు భంగం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలహీనపరిచి రాజకీయ లాభాలు పొందాలన్న కుట్ర జరుగుతోందా అనే ప్రశ్నలను లేవనెత్తారు. తెలంగాణకు వరప్రదాయినిగా భావించే ఈ ప్రాజెక్టును దెబ్బతీయడానికి గతం నుంచి కాంగ్రెస్ అరాచక విధానాలు అనుసరిస్తోందని ఆయన విమర్శించారు. ఇసుక మాఫియా కార్యకలాపాలు పట్టపగలే నిస్సిగ్గుగా కొనసాగుతున్నాయని, ఇది రాష్ట్ర వనరుల దోపిడీకి ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. ప్రజా పాలన పేరిట వనరులను కొల్లగొట్టే ధోరణి కొనసాగుతోందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్యారేజీలకు ఏమైనా జరిగితే దాని బాధ్యత తప్పించుకోలేరని కాంగ్రెస్ నాయకత్వాన్ని హెచ్చరించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా రైతులు ఈ పరిణామాలను గమనిస్తున్నారని, ప్రజాభిప్రాయం ఎదుట నిజాలు వెలుగులోకి రావాల్సిందేనని ఆయన వ్యాఖ్యానించారు.



### బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన :- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 02 : మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 66వ డివిజన్ రావిరాలలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా డిప్రెషన్లో ఉండకుండా జాగ్రత్తగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. నిత్యం క్రమశిక్షణగా ఉంటూ ఉపాధ్యాయులు నేర్పించిన విద్యను అభ్యసించాలని అప్పుడే తాము అనుకున్నా లక్ష్యాలను చేరుకోగలుగుతారని అన్నారు. ఉన్నత చదువులు చదివి ఐఏఎస్,ఐపీఎస్, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, మంచి విద్యను అభ్యసించి ఉన్నత పదవులలో స్థిరపడాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలని తెలిపారు. ఉన్న ఊరు కన్నతల్లి ఎలాగో, పాఠశాలలో విద్య నేర్పిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల పేర్లు గొప్పలు చెప్పుకునే విధంగా తనవంతుగా కష్టపడి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## చిన్న కొండూరు జెడ్ పి హెచ్ ఎస్
## 2000-2001 పూర్వ విద్యార్థుల సమ్మేళనం
### ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ 2000–2001 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలు పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తీపి జ్ఞాపకాలను గుర్తుకు చెసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మేము విద్యను చెప్పాము మా ఉద్యోగరీత్యా అక్కడి నుండి బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్ళాము,మాకు గుర్తుకు లేకున్నా విద్యార్థులు గుర్తుకు పెట్టుకుని పిలిచి మాకు సన్మానం చేయడం మరియు గతంలో జరిగిన అనుభవాలను చెప్పడం, మేము చెప్పిన విద్యార్థులు కొందరు మంచి స్థాయి లో ఉండి, కొందరు బిజినెస్ లో ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఆంగ్లము మరియు సోషల్,ఉపాధ్యాయుడు గండేటి విఠల్, తెలుగు ఉపాధ్యాయుడు,గంధ మల్ల విశ్వరూపం, సైన్సు ఉపాధ్యాయుడు ప్రస్తుత కొయ్యలగూడెం ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం
### 250 మంది అనాథల పిల్లలకు అల్పాహారం అందజేత

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి



కృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించింది, దీనిలో దాదాపు 250 మంది అనాథ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. సమితి సభ్యులమైన మేము, పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టడం ద్వారా మేము పొందే ఆనందాన్ని వర్ణించలేము. సేవా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, సభ్యులు సిద్ధార్థ్ పాల్చం, పాకా సతీష్ యాదవ్, సునీల్ దారాడే, సురేష్ ధవాలే మరియు స్నేహితుల సహాయంతో, ఈ కార్యక్రమం విజయవంతం అయింది.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం
## అందించిన- కల్లెట్ల చంద్రకళ -మారయ్యసాగర్

చండూరు వార్త మిర్రర్ ప్రతినిధినల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ పట్టణ కేంద్రానికి చెందిన కొలుగూరి వెంకటేష్ సాగర్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు 1వ వార్డు ఇంచార్జ్ కల్లెట్ల చంద్రకళ– మారయ్య సాగర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం ఆ నిరుపేద కుటుంబానికి 15వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బూతు ఇంచార్జ్ ధోటి శివ, బోయపల్లి రోశయ్య, మోగదాల దశరథ,వెంకన్న,శేఖర్ కల్లెట్ల వేణు, మారయ్య,బిక్షమయ్య,శ్రీకాంత్, ఆంజనేయులు,చందా రమేష్, మొగుదాల శీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా వేణు గోపాల స్వామి జాతర

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 2



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో శ్రీ శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయం ద్విదశాబ్ది వార్షికోత్సవం పురస్కరించుకుని ఘనంగా జాతర వేడుకలను నిర్వహించారు. ప్రముఖులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి కళ్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిగింది. బహ్మనోత్తముల వేదమంత్రాలు సాక్షిగా భక్తులు సందోహం నడుమ గోవిందా గోవిందా హరి అనే నామస్మరణ తో ప్రాంగణం మరుమోగగా దేవి, దేవతలు భువికి దిగివచ్చి సాక్షాత్కరించినట్లు కన్నుల విందుగా దేవి దేవేరుల కళ్యాణ మహోత్సవం జరిగింది. రాయికల్, బోర్నపల్లి వస్తాపూర్, వద్దే లింగాపూర్, గ్రామాల తదితర గ్రామల భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయల కమిటీ అధ్యక్షులు మక్కల సాయికుమార్, గ్రామ సర్పంచ్ బానోత్ వనిత, ఉప సర్పంచ్ అల్లేపు నర్సయ్య, బానోత్ రమేష్, అర్చకులు చెరుకు మహేశ్వర శర్మ, మెహన్ రావు, ఓరుగంటి వేంకటేశ్వర రావు, ఎల్లల అంజిత్, మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు హోలీ పండుగ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 2

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు హోలీ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులందరూ ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఎంతో ఆనందంగా కేరింతలు కొడుతూ చూపరులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ హోలీ రంగులు ప్రేమ, సంతోషాల పండుగ. ఇది వసంత రుతువు రాకను సూచిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి (ప్రహ్లాదుని కథ) ప్రతీకగా జరుపుకుంటారు. ప్రజలు ఒకరికొకరు రంగులు (గులాల్) పూసుకుంటూ భేదాభిప్రాయాలను మర్చిపోయి ఆనందంతో మిఠాయిలు పంచుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ వసంత కాలంలో ఫాల్గుణ మాసంలో పౌర్ణమి నాడు వస్తుంది. ఇది కొత్త జీవితానికి ప్రకృతిలో మార్పులకు చిహ్నం. హోలీ భక్త ప్రహ్లాదుని కథతో ముడిపడి ఉంది. రాక్షస రాజు హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుని చంపాలని ప్రయత్నించినప్పుడు విష్ణుమూర్తి కృపతో ప్రహ్లాదుడు సురక్షితంగా బయటపడతాడు. చెడును నశింపజేసి మంచి విజయం సాధించినందుకు ఇది జరుపుకుంటారు. ముందు రోజు రాత్రి 'హోలీక దహనం' (మంటలు వేసి) చెడును కాల్చేస్తారు. మరుసటి రోజు రంగులు చల్లుకోవడంతో ఉత్సాహంగా స్నేహితులతో కుటుంబంతో కలిసి వేడుకలు చేసుకుంటారు. ఈ హోలీ పండుగ మన



జీవితంలో కూడా రంగురంగుల సంతోషాలను శాంతిని ప్రేమను నింపాలని ఆశిస్తూ అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్, వెంకటేష్, షారు, రజిత, సంజన, మంజుల, శ్రీజ, స్రవంతి, సౌజన్య, కవిత, సాయి హర్ష, మమత, నిహారిక, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాముని దహనం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 02 : ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు హోలీ పండగ సెలబ్రేషన్స్ లో భాగంగా సోమవారం సాయంత్రము 7:30 గంటలకు గాయత్రి నగర్ ☆ రోడ్ నూతనంగా నిర్మిస్తున్న లైబ్రరీ బిల్డింగ్ దగ్గర కాముని దహనం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహ్మా రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి వైస్ ప్రెసిడెంట్ శాంతమూర్తి ట్రెజరర్ నాగేశ్వరరావు ప్రేమ్ చెంద్ర రెడ్డి , కార్యవర్గ సభ్యులు హరిబాబు సుధా కేశవ్ గారు, ఫణి కిరణ్ +.మల్లారెడ్డి శ్రీనివాస చారి ,లింగారెడ్డి పద్మాచారి గమల్లికార్జున్ , మహాజన్ వెంకట్ రెడ్డి భాస్కర్ , ఫెడరేషన్ లీగల్ సెల్ శ్రీమతి విజయలక్ష్మి నాయుడు సభ్యులు సునీత రెడ్డి చందనా రెడ్డి , సునంద , హైందవి రెడ్డి నాగశ్రీ ప్రియ మరియు కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్స్ సభ్యుల తదితరులు అలాగే కాలనీలలో ఉన్న సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొనారు



# చిన్నారికి శ్రద్ధాంజలి ఘటించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 02

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగినటువంటి ఘటన ఆరు రోజుల క్రితం మల్లన్న స్వామి దర్శనానికి రజక కులస్తులైన గణేష్ కుటుంబ సభ్యులు చంద్రమ్మ మౌనిక దర్శనానికి వెళ్తుండగా గ్రామ సర్పంచ్ తుకారాశీరెడ్డి,మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు అడ్డుకొని మీరు తక్కువ కులం వారని మల్లన్న స్వామిని దర్శనం చేసుకుంటే మహిళ పడుతుందని గుడిమెట్లు ఎక్కవద్దని రజక కులస్తులను దిబ్బందించి వారిని తన్ని వారిపై దాడి చేసి రెండువేల అమ్మాయిని కాలుతో తొక్కి ఆ పాపని చంపడం జరిగింది. ఈ సంఘటన దూరదృష్టకరం వారిపై మర్డర్ కేసు పెట్టిలి. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వలిగొండ రోడ్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాణాలు కోల్పోయిన రజక చిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన అగ్రకుల ఎనిమిది మంది మూర్ఖుల ను తక్షణమే ఉరితీయాలని కనికరం లేకుండా రెండు నెలల చిన్నారిని చంపడం వారి మూర్ఖత్వం ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి రజక కుటుంబకి ప్రభుత్వ అండగా ఉండాలని వారిని అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్



యువజన సంఘం అధ్యక్షుడు బోదుల లింగస్వామి, ఉపాధ్యక్షులు ఆరుట్ల రాజు,ఉదరి రాకేష్, సాంస్కృతిక కార్యదర్శి ఆరుట్ల విగ్నేష్, సీనియర్ నాయకులు బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఆరుట్ల నర్సింహా, బోదుల రామచంద్రశీ, ఆరుట్ల నరేష్, ఆరుట్ల లింగస్వామి, ఉదరి రాకేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రాయికల్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్-చైర్పర్సన్ పదవీ బాధ్యతలు స్వీకరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 2జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ యొక్క చైర్మన్, వైస్–చైర్పర్సన్ ఎన్నికల్లో గెలుపొందిన శ్రీ కట్కం రవీంధర్ చైర్మన్, శ్రీమతి తురగ సౌజన్య వైస్– చైర్పర్సన్ ఈ రోజున అనగా తేది: 02.03.2026 సోమవారం రోజున పదవీ బాధ్యతలు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా శ్రీ ఎల్. రమణ, యం.ఎల్.సి. (స్థా. సం), శ్రీమతి దావ వసంత,మాజీ జడ్.పి. చైర్పర్సన్, హజరై కౌన్సిల్ సభ్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు తెచ్చుకుని రాయికల్ పట్టణమును అభివృద్ధి పథములో నడిపించాలని సూచించినారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాయికల్ మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని, మౌళిక వసతులు కల్పిస్తానని, మంచినీటి సరఫరా, వీధి దీపాల సమస్యను లేకుండా చూస్తానని తెలియజేసినారు. పట్టణమును పరిశుభ్రంగా ఉంచుతాననియు, అలాగే పట్టణమును పరిశు భ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య రీత్యా హెల్త్ క్యాంపు నిర్వహించుతానని, తన సొంత ఖర్చుతో కార్మికులకు ఇన్సురెన్స్ చేయిస్తానని తెలిపినారు. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ శ్రీ కీర్తి నాగరాజు, 3వ వార్డు కౌన్సిలర్ శ్రీభుక్యా రాకేష్ నాయక్, 5వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి కూనారపు మానస, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి వేముల మౌనిక, 7వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ఎలిగేటి లతిక, 8వ వార్డు కౌన్సిలర్ శ్రీ పల్లికొండ గంగాధర్, 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి బత్తిని, 10వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మచ్చ గంగలక్ష్మి, 11వ వార్డు కౌన్సిలర్ శ్రీ పుర్రె శ్రీధర్, 12వ వార్డు కౌన్సిలర్ శ్రీ కల్లెడ చిన్న ధర్మపురి, అలాగే యం.పి.డివో. బి.చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఎలక్ట్రికల్ ఎ.ఈ. నవీన్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, విద్యావేత్తలు, వేదపండితులు, బి.ఎల్.ఓలు, మెప్మా ఆర్.పి.లు, పరిసర గ్రామాల నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# నిత్యవసర సరుకులు పంపిణీ

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 2**

**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సంచార కుటుంబాలకు బోరగల్ల శ్రీకాంత్ మమత పెండ్లి రోజును పురస్కరించుకుని పప్పు, నూనె, పాలు, దోసకాయలు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల శ్రీనివాస్, మహేష్, గంగారెడ్డి, అభిరామ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.**





# జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 2

జగిత్యాల జిల్లా ప్రజలకు హోళీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోళీ సమాజంలో ఐక్యత, స్నేహభావం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో, శాంతి వాతావరణంలో పండుగను జరుపుకోవాలని, ప్రతిఒక్కరి జీవితం రంగుల హరివిల్లు కావాలని ఆకాంక్షించారు. హోళీ వేడుకలను నిర్వహించేటప్పుడు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హానికర రసాయన రంగులను ఉపయోగించకుండా సహజ రంగులతో పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ హోళీ పండగను జరుపుకునేటప్పుడు చిన్న పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి వృథాను నివారిస్తూ, పర్యావరణాన్ని కాపాడే విధంగా పండుగను నిర్వహించాలని కోరారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రజలు పరస్పరం గౌరవభావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండేవిధంగా హోళీ పండుగను ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# పర్యావరణాన్ని కాపాడుతూ ప్రకృతి ఒడిలో హోలీ ఆడుదాం.! రసాయన రంగులకు స్వస్తి పలుకుదాం.

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



ప్రజలందరూ కలిసిమెలిసి పరస్పర గౌరవంతో సురక్షితంగా సహజ సిద్ధమైన రంగులతో హోలీ పండుగను జరుపుకోవాలని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుతూ హోలీ పండుగను జరుపుకోవాలని తెలిపారు. హానికరమైన రసాయన రంగులకు దూరంగా ఉంటూ సహజ సిద్ధమైన ప్రకృతికి హాని చేయని రంగులను (ఆర్గానిక్ )గులాల్ వాడటం నీటిని వృధా చేయకుండా పొడి రంగులతో ఆడుకోవడం చెట్లను, జంతువులను కాపాడుతూ ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని నా ఉద్దేశమని తెలిపారు. రసాయన రంగులకు బదులుగా పసుపు, కుంకుమ, బంతిపూలు, బీట్రూట్ వంటి సహజ సిద్ధమైన వస్తువులతో తయారుచేసిన (ఆర్గానిక్) రంగులను వాడాలని తెలిపారు





# సంస్థాన్ గ్రామంలో కామ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక రామలింగేశ్వర స్వామి రామాలయం ప్రాంగణంలో కామ దహనం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి కామ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, రామాలయ దేవస్థాన అధ్యక్షులు వడ్డేపల్లి రాములు సాగర్, వార్డు మెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, సభావాత్ రఘు, బల్గురి శివ, పట్నం బాలకృష్ణ, కట్ల వనజ భాస్కరాచారి, చిలువేరు రమాదేవి శంకర్, మహమ్మద్ హలీమా యూసుఫ్ ఖాన్, సింగపంగా ప్రశాంతి రమేష్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ తొలితరం నాయకుడు, బోయ రామచందర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 02

ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ తొలితరం నాయకుడు ప్రస్తుత చౌటుప్పల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ జన్మదిన వేడుకలు మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దళిత ఉద్యమాలలో బోయ రామచందర్ పాత్ర చాలా కీలకమైనది ఇలాంటి వ్యక్తులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కలకాలం పాటు వర్ధిల్లాలని దళిత సమాజానికి మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు చిమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సుక్క అర్జున్,సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు మల్లయ్య,అగ్రికల్చర్ ఏవో నాగరాజు,బోయ సృజన్ భరద్వాజ్, నిమ్మల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు

# సంఘమిత్ర సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి

**పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత**

**తన సొంత గ్రామంలో సామాగ్రి అందజేసిన ప్రధాన కార్యదర్శి పోలే క్రాంతికుమార్**





గుర్రంపోడు మార్చి 02 వార్త మిర్రర్:::సంఘమిత్ర సొసైటీ తరపున సోమవారం నాడు వ్యవస్థాపక అధ్యక్షుడు సరిగోమ్ముల హరి ప్రసాద్ సహకారంతో గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందినటువంటి సంఘమిత్ర సొసైటీ ప్రధాన కార్యదర్శి పోలే క్రాంతి కుమార్ తన స్వస్థలం అయినటువంటి పిట్టలగుడం జిల్లా పరిషత్, కొప్పోలు జిల్లా పరిషత్ స్కూల్లో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బోర్డ్ ఎగ్జామ్స్ సంబంధించినటువంటి పరీక్ష యొక్క సామాగ్రిని (స్టేషనరీ) ని డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు మరియు పిట్టలగూడెం గ్రామ సర్పంచి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సంఘమిత్ర సొసైటీ సభ్యులు అయినటువంటి ఉప్పరి కిరణ్, పోలె రాకేష్, పెరిక సుధాకర్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..

వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా.. ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు. బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు



వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..వారెన్ బఫెట్ 1988లో కోకా-కోలాలో పెట్టిన పెట్టుబడి ఇప్పటికీ ఏటా రూ. 6,800 కోట్లకు పైగా సంపాదిస్తోంది. దీర్ఘకాలిక దృక్పథం, వ్యాల్యూ ఇన్వెస్ట్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ వంటి 8 కీలక నియమాలతో బఫెట్ అపారమైన సంపదను ఎలా సృష్టించారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఒక్క నిర్ణయంతో ప్రతి ఏటా రూ.6800 కోట్లు వస్తున్నాయి! వారెన్ బఫెట్ 8 సూత్రాలతో మీరు కూడా..ప్రపంచంలో అత్యంత సక్సెస్‌ఫుల్ ఇన్వెస్టర్ ఎవరు అని పెట్టుబడుల గురించి కాసింత నాలెడ్జ్ ఉన్న ఎవరైనా చెప్పేస్తారు.. వారెన్ బఫెట్ అని. 95 ఏళ్ల బఫెట్ 1988లో తీసుకున్న ఒక నిర్ణయం ఇప్పటికీ అతనికి అపారమైన లాభాలను తెస్తోంది. కేవలం ఒక్క స్టాక్ నుంచే అతను ప్రతి ఏటా రూ.6,800 కోట్లు సంపాదిస్తాడు.బఫెట్ కంపెనీ బెర్క్‌షైర్ హాత్వే 1988లో కోకా-కోలాలో సుమారు 1.3 బిలియన్ డాలర్లు (ఆ సమయంలో సుమారు రూ.108 కోట్లు) పెట్టుబడి పెట్టింది. ఆ సమయంలో చాలా మంది విమర్శకులు అతన్ని ఎగతాళి చేశారు. అది కేవలం చక్కెర పానీయాలు అమ్మే కంపెనీ అని అన్నారు. కానీ బఫెట్ నిరుత్సాహపడలేదు. షేర్లను అమ్మే బదులు, అతను మరిన్ని కొనుగోళ్లు కొనసాగించాడు. ఫలితంగా బఫెట్ ప్రతి సంవత్సరం కోకా-కోలా నుండి సుమారు 816 మిలియన్ డాలర్లు (రూ.6,800 కోట్లు)కు పైగా డివిడెండ్‌లను పొందుతున్నాడు. యాహూ ఫైనాన్స్ ప్రకారం.. 1987 మార్కెట్ పతనం తర్వాత పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతున్నప్పుడు బఫెట్ కోకా-కోలా షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాడు. కంపెనీ ప్రపంచ బ్రాండ్ విలువ, క్రమంగా పెరుగుతున్న లాభాలు, బలమైన నగదు ప్రవాహంపై అతను నమ్మకంగా ఉన్నాడు. 1990ల ప్రారంభం నాటికి, బఫెట్ దాదాపు 400 మిలియన్ షేర్లను సేకరించాడు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?

రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు. బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్



పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.